నిరసనలు..నిలదీతలు

జిల్లా వ్యాప్తంగా పోలీసుల పహారాలో గ్రామ, వార్డు సభలు .. అధికారులు, ప్రజాప్రతినిధులకు ప్రజల ప్రశ్నల వర్షం



హుస్నాబాద్‌రూరల్: పొట్లపల్లిలో జాబితాలో పేర్లు రాలేదని అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

మిరుదొడ్డి: కాసులాబాద్‌లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసాపై అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

కొమురవెల్లి: గురువన్నపేటలో అధికారుల ముందే వాగ్వాదానికి దిగిన బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు

రాయపోల్: దౌల్తాబాద్ మండలం శేరుపలిబందారంలో అనర్హులకు పథకాలు ఎలా ఇస్తారని అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

కాంగ్రెస్ సర్కార్‌పై ప్రజలు తిరగబడ్డారు. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా రైతు భరోసా, రేషన్‌కార్డుల జారీ, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలపై గ్రామ, వార్డు సభలు జరిగాయి. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులను ప్రజలు నిలదీశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల జాబితాలో అర్హులైన తమ పేర్లురాలేదంటూ మండిపడ్డారు. పలుచోట్ల ఇందిరమ్మ కమిటీసభ్యుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులైన వారి పేర్లు జాబితాల్లో లేవని మహిళలు, గ్రామస్తులు అధికారులను నిలదీశారు.

– సిద్దిపేట జిల్లానెట్‌వర్క్, నమస్తే తెలంగాణ, జనవరి 24

తొగుట:ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పేర్లు లేవని తొగుటలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

సిద్దిపేట: తోర్నాల గ్రామసభలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

హుస్నాబాద్: మహ్మదాపూర్ గ్రామసభలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల జాబితాలో తమ పేర్లు ఎందుకు రాలేదని ప్రశ్నిస్తున్న గ్రామస్తులు



పోలీస్ బందోబస్తు మధ్య నారాయణరావుపేటలో కొనసాగుతున్న గ్రామసభ

మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు

చేర్యాల, జనవరి 24 : మున్సిపాలిటీలోని 10వ వార్డు అధికారి నిర్లక్ష్యం వల్ల తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని, తనకు న్యాయం చేసి సదరు అధికారి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ అదే వార్డుకు చెందిన దీకొండ లక్ష్మి అనే వితంతవు శుక్రవారం మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసింది. తాను కిరాయికి ఉంటున్న ఇంటిని సొంతిల్లుగా ఆన్‌లైన్‌లో నమోదు చేసిందని, దీంతో తనకు లబ్ధిజరగలేదన్నారు.తనకు ఆన్యాయం జరిగిందని ఎందుకు ఇలా చేశారని వార్డు అధికారిని అడిగితే చాలా మంది సర్వే ఇలానే చేశాం, ఎక్కడ చెప్పుకుంటావో చెప్పుకో అని సమాధానం ఇచ్చిందని, విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొంది.

హుస్నాబాద్‌టౌన్: 19వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల జాబితాపై అధికారులను నిలదీస్తున్న ప్రజలు

సిద్దిపేట: పట్టణంలోని ఆయా వార్డు సభల్లో దరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ మంజులారాజనర్సు

సంక్రమిత వ్యాధుల వల్లనే ఎక్కువ మరణాలు

సిద్దిపేట, జనవరి 24: సంక్రమిత వ్యాధుల వల్లనే ఎక్కువ మరణాలు చోటుచేసుకున్నాయని జిల్లా వైద్యాధికారి పల్వాన్ కుమార్ అన్నారు. జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో శుక్రవారం జార్జ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ హెల్త్ సంస్థ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హెల్త్ సిస్టం ఇన్నోవేషన్ అనే పరిశోధనకు సంబంధించిన వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం మెరుగుపర్చేందుకు గ్రామీణ ప్రజల్లో బీపీ షుగర్, బోధకాలు వంటి వ్యాధుల నియంత్రణపై అవగాహన కల్పించేందుకు వర్క్‌షాష్‌లో చర్చించడం జరిగిందన్నారు. 30 ఏండ్లు దాటిన ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. నారాయణరావుపేట జక్కాపూర్ ఫైలేరియా కేసులో నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. డాక్టర్ రామకృష్ణ, దినేశ్ ,కీర్తి , శ్రీకళ, రేవతి పాల్గొన్నారు.

దుబ్బాక :18వ వార్డు గ్రామసభలో దరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నే వనితాభూంరెడ్డి, కమిషనర్ రమేశ్‌కుమార్

రేపు సిద్దిపేటలో మెగా శాఖాహార ర్యాలీ

ఎమ్మెల్యే హరీశ్‌రావుకు ఆహ్వానపత్రిక అందజేస్తున్న పీఎస్ఎస్ఎం సభ్యులు

సిద్దిపేట, జనవరి 24: సిద్దిపేట పట్టణంలో ఈనెల 26వ తేదీన ఉదయం 10 గంటలకు నాలుగు కిలోమీటర్ల మేర మహాకరుణ మెగా శాఖాహార ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర పిరమిడ్ సేవా అధ్యక్షుడు జాన గద్దర్ భూపతి రాజు తెలిపారు. తాడూరు బాలాగౌడ్ ఫంక్షన్‌హాల్‌లో జరిగే ఈ కార్యక్రమానికి హాజరుకావాలని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావుకు ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఈశ్వరయ్య, ఉపాధ్యక్షుడు వీరేశం, బాలయ్య, రామచంద్రారెడ్డి, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

చెల్లాపూర్ 3వ వార్డులో సీసీ రోడ్డు పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ వనితాభూంరెడ్డి తదితరులు

దుబ్బాక, జనవరి 24: దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చెల్లాపూర్ 3వ వార్డులో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నే వనితా భూంరెడ్డి శంకుస్థాపన చేశారు. వార్డు కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డి వార్డు అభివృద్ధి కోసం ఎంపీ రఘునందన్‌రావు ప్రత్యేక నిధుల్లో రూ.10లక్షలు మంజూరు చేయించుకున్నారు. వార్డులో ఎస్సీ కాలనీలో సీసీరోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించారు. ఈ పనులను వార్డు కౌన్సిలర్ మల్లారెడ్డితో కలిసి మున్సిపల్ చైర్‌పర్సన్ కమిషనర్ రమేశ్‌కుమార్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఒగ్గు తిరుపతి, దేవవ్వ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే గజ్వేల్ అభివృద్ధి

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న చైర్మన్ రాజమౌళి, కౌన్సిలర్ వరలక్ష్మి

గజ్వేల్, జనవరి 24: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీమంత్రి హరీశ్‌రావు సహకారంతోనే మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకునే అవకాశం లభించిందని మున్సిపల్ చైర్మన్ ఎన్సీ.రాజమౌళి అన్నారు. శుక్రవారం గజ్వేల్ మూడో వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఐదేండ్లలో అన్ని వార్డుల్లో మురుగు కాల్వలు, సీసీ రోడ్లు, యూజీడీ పనులు చేపట్టుకున్నమన్నారు. నూతన మున్సిపల్ భవనం నిర్మాణం చేసుకోవడంతో పాటు మార్కెట్, అద్భుతమైన రెడియల్ రోడ్లు, దవాఖానలు, బట్టర్‌ప్లై లైట్లు, బస్తీ దవాఖాలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ జకీయొద్దీన్, కౌన్సిలర్ వరలక్ష్మీకనకయ్య పాల్గొన్నారు.

ఇన్ఫోసిస్ క్యాంపస్‌ను సందర్శించిన విద్యార్థులు

గజ్వేల్, జనవరి 24: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు శుక్రవారం ఇన్ఫోసిస్ క్యాంపస్‌ను సందర్శించారు. తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్ విభాగానికి చెందిన బీఏ, బీకాం, బీఎస్సీ విద్యార్థినులు హైదరాబాద్‌లోని పోచారం ఇన్ఫోసిస్ సెంటర్‌ను సందర్శించి అక్కడ ఉన్న శిక్షకులు, ఉద్యోగులతో మాట్లాడారు. సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌లో కెరియర్‌కు అవసరమయ్యో అంశాలు, నియామకాల ప్రాసెస్‌పై అవగాహన పొందారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఉమా రాణి, లక్ష్మి, సరోజ, సందీప్ పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షలు కీలకం

నారాయణరావుపేట, జనవరి 24 : విద్యార్థులకు పాఠశాల దశలో టెన్త్ పరీక్షలు కీలకమని మాజీ ఎంపీటీసీ ఆకుల హరీశ్ అన్నారు. శుక్రవారం గుర్రాలగొంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సొంత డబ్బులతో టెన్త్ విద్యార్థులకు ఆల్ ఇన్ వన్లు పంపిణీ చేశారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లు అందజేత

గుర్రాలగొంది గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మట్టె నరసింహారెడ్డి మనుమరాలు వేద పుట్టిన రోజు సందర్భంగా పాఠశాల విద్యార్థులకు రూ.70 వేల విలువ గల స్పోర్ట్స్ డ్రెస్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అల్పాహారం అందించడం సంతోషం

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), జనవరి 24 : విద్యార్థులు కష్టపడి విద్యను అభ్యసించాలని అక్బర్‌పేట-భూంపల్లి మండల ఎంఈవో అంజాగౌడ్ అన్నారు. జంగపల్లి జడ్పీ పాఠశాల టెన్త్ విద్యార్థులకు గ్రామానికి చెందిన కాచం పరమాత్మ, హరిప్రసాద్ ఇద్దరు కలిసి అల్పాహారం అందించడానికి నగదు డబ్బులను హెచ్ఎంకు అందజేశారు. ఉపాధ్యాయులు జపప్రద, భాస్కర్, వెంటేశ్, రవి, సౌజన్య, చంద్రం పాల్గొన్నారు.

జూదం ఆడుతున్న కాంగ్రెస్ నాయకుల అరెస్టు

పోలీసులకు పట్టుబడిన కాంగ్రెస్ నాయకులు

చేర్యాల, జనవరి 24 : పట్టణంలోని చెరువు కట్ట సమీపంలో జూదం ఆడుతున్న కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులను టాస్క్‌ఫోర్స్, చేర్యాల పోలీస్‌లు అదుపులోకి తీసుకున్నారు.కట్ట సమీపంలోని వ్యవసాయ క్షేత్రంలో జూదం ఆడుతున్న అధికార పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు ఎం.కిష్టయ్య, మున్సిపల్ కౌన్సిలర్ చెవిటి లింగం, సీనియర్ నాయకులు గుస్క కృష్ణ, చల్లా నర్సింహారెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షుడు మంచాల చిరంజీవులు, నాయకుడు శనిగారి రవిని టాస్క్‌ఫోర్స్,చేర్యాల పోలీసులు పట్టుకుని వారి పై కేసు నమోదు చేశారు. వారి నుంచి రూ.15,954 నగదు, 5 మోటా రు సైకిళ్లు, 6 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.చేర్యాల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ఆర్టీసీ డ్రైవర్లకు సన్మానం

గజ్వేల్, జనవరి 24: ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంలో డ్రైవర్లదే కీలకపాత్ర అని ట్రాఫిక్ సీఐ మురళి అన్నారు. శుక్రవారం జీపీపీ డిపోలో డ్రైవర్స్ డేను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తమ డ్రైవర్లకు సన్మానించి సర్టిఫికెట్లు అందజేశారు. సాంస్కృతిక సారథి కళాబృందం సభ్యుడు శ్యామ్‌సుందర్ ఆధ్వర్యంలో ఆట పాటలతో అవగాహన కల్పించారు.కార్యక్రమంలో డీఎం పవన్ తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా దరఖాస్తుల స్వీకరణ

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి24: మద్దూరులోని రైతువేదికలో రైతు భరోసా కోసం మండల వ్యవసాయ శాఖ అధికారి బూరెల రామకృష్ణ ఆధ్వర్యంలో రైతుల నుంచి శుక్రవారం అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు వచ్చిన రైతుల నుంచి రైతు భరోసా కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

కొల్గూర్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న జ్యోతిస్వామి

గజ్వేల్, జనవరి 24: మండలంలోని కొల్గూరులో మాజీ మంత్రి హరీశ్‌రావు సహకారంతో గ్రామానికి చెందిన పురం ఆంజనేయులుకు రూ.22వేలు, గొడుగు పద్మకు రూ.19,500, మల్లం మంగమ్మకు రూ.9వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం మాజీ ఎంపీటీసీ సభ్యులు గొడుగు జ్యోతిస్వామి అందజేశారు. కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు నరేశ్, మాజీ ఉప సర్పంచ్ స్వామి, నాయకులు పురం ఆంజనేయులు, ప్రభాకర్, పురం అనిల్, సత్తయ్య, కిష్టయ్య, రఘుపతి, రామచంద్రం పాల్గొన్నారు.

రుద్రారంలో...

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), జనవరి 24 : అక్బర్‌పేట-భూంపల్లి మండలం రుద్రారంలో బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ నాయకులు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రంగనమైన శ్యామలకు రూ.40 వేలు, గొడ్డుబర్ల సౌమ్యకు రూ.25 వేలు, తొడేటి లావణ్యకు రూ.34 వేల చొప్పున సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మురళి, రాజేశ్వర్ రెడ్డి, వెంకటేశ్, సంజీవ్, ఆంజనేయులు, శేఖర్, రాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

విద్యార్థులతో మాట్లాడుతున్న విద్యాశాఖ డైరెక్టర్ ఈవీఎన్‌రెడ్డి

జగదేవపూర్, జనవరి 24: టెన్త్ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని పాఠశాల విద్యాశాఖ రాష్ట్ర డైరెక్టర్ ఇట్టిరెడ్డి వెంకటనర్సింహారెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని వట్టిపల్లి గ్రామాన్ని డీఈవో శ్రీనివాస్‌రెడ్డితో కలిసి సందర్శించిన ఆయన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులను పరీక్షలకు అన్ని విధాలుగా సన్నద్ధం చేయాలని, ప్రత్యేక తరగతులు నిర్వహించి వందశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలన్నారు. అనంతరం ఈయన్ను పాఠశాల హెచ్ఎం సరోజ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయభాస్కర్‌రెడ్డి, మల్లయ్య, స్వామి, రవిరాజ్, రంజిత్, పరశురాములు పాల్గొన్నారు.

బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి

సయ్యద్‌నగర్‌లో అవగాహన కల్పిస్తున్న ఏఎంవో, ఎంఈవో, ఉపాధ్యాయులు

రాయపోల్,జనవరి 24 : బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని (అకడమిక్ మానిటరింగ్ అధికారి)ఏఎంవో భాస్కర్, మండల విద్యాఅధికారి సత్యనారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని సయ్యద్‌నగర్‌లో చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఆర్ఐ భాను ప్రకాశ్,కాంప్లెక్స్ ఉపాధ్యాయులు అంజిరెడ్డి,రామరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజగోపాల్‌రెడ్డి,చైల్డ్ ప్రొటక్షన్ అధికారి జ్యోతి,చైల్డ్ లేబర్‌లైన్ మెంబర్ మౌనిక, కానిస్టేబుల్ సత్యనారాయణ,ఆర్‌సీరెడ్డి,మహేశ్,సీఆర్పీలు కుమార స్వామి,ఎల్లాగౌడ్ పాల్గొన్నారు.

సర్కార్ బడుల్లోనే నాణ్యమైన విద్య

కొమురవెల్లి, జనవరి 24 : సర్కార్ బడుల్లోనే నాణ్యమైన విద్య లభిస్తున్నదని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ సంచాలకుడు వెంకటనర్సింహారెడ్డి అన్నారు. మండలంలోని ఐనాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ బృందం సహకారంతో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు, షూను జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జంగా శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు సొంత ఖర్చులతో స్పోర్ట్స్ డ్రెస్సులు, షూ అందజేసిన హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఎంఈవో రమేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమాన అవకాశాలు కల్పించాలి

సిద్దిపేట టౌన్,జనవరి 24 : బాలికలకు సమాన అవకాశాలు కల్పించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి సూచించారు.న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవాన్ని సిద్దిపేట కోర్టులో శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ర్యాలీని ప్రారంభించి ఆమె మాట్లాడారు. అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీ,జడ్జీలు స్వాతిరెడ్డి, చందన, తరణి పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి

సిద్దిపేట టౌన్,జనవరి 24 : భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం పది లక్ష బీమా సౌకర్యం కల్పించాలని భవన నిర్మాణ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం డిమాండ్ చేశారు. ఈ నెల 31న హైదరాబాద్ కార్మిక భవన్‌లో తలపెట్టిన భవన నిర్మాణ రంగాల సభ విజయవంతం చేయాలని కోరుతూ సిద్దిపేటలో శుక్రవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. అంతకు ముందు సభగోడ పత్రికను కార్మిక సంఘం నేతలతో కలిసి ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో పరశురాములు,కేశవులు,ప్రశాంత్,విద్యాకర్, శ్రీను,మల్లేశం, నర్సింహులు పాల్గొన్నారు.

మహాధర్నాను విజయవంతం చేయాలి

చేర్యాలలో కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న జేఏసీ చైర్మన్, వివిధ పార్టీల నాయకులు

చేర్యాల, జనవరి 24 : రెవెన్యూ డివిజన్ సాధన కోసం ఈ నెల 30న చేర్యాల పట్టణంలో నిర్వహించే మహాధర్నాకు చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాల్లోని ప్రతి ఇంటి నుంచి ఒక్కరు తరలిరావాలని రెవెన్యూ డివిజన్ జేఏసీ చైర్మన్ వకులభరణం నర్సయ్యపంతులు కోరారు.పట్టణంలోని ఈడెన్ గార్డెన్స్‌లో శుక్రవారం అఖిలపక్ష నాయకులతో కలిసి మహాధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ధర్నాకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్‌రావు, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర నాయకులు పొగాకు జయరామచందర్ హాజరవుతున్నట్లు తెలిపారు. వివిధ పార్టీల నాయకులు, ఎమ్మార్పీఎస్‌టీఎస్ నేతలు పాల్గొన్నారు.

కొమురవెల్లిలో...

కొమురవెల్లి, జనవరి 24 : చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనే లక్ష్యంగా ఈ నెల 30న చేర్యాల పట్టణంలో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని చేర్యాల రెవెన్యూ డివిజన్ ఐక్యవేదిక జేఏసీ చైర్మన్ వకుళాభరణం నర్సయ్య పంతులు అన్నారు. కొమురవెల్లిలో అఖిలపక్ష నాయకులతో కలిసి చేర్యాల రెవెన్యూ డివిజన్ కోసం చేపట్టే మహాధర్నా కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. మాజీ జడ్పీటీసీ సిలువేరు సిద్ధప్ప, మాజీ వైస్ ఎంపీపీ కాయిత రాజేందర్‌రెడ్డి, అఖిలపక్ష నాయకులు తలారి కిషన్, బుడిగె గురువయ్యగౌడ్, బూర్గు సురేశ్‌గౌడ్, తాడూరి రవీందర్, ఏర్పుల మహేశ్ పాల్గొన్నారు.

మహిళలు రాణించాలి

హుస్నాబాద్, జనవరి 24: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయగిరి భిక్షపతి అన్నారు. శుక్రవారం జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల ఆవరణలో 'భారతదేశంలో మహిళల స్థితిగతులు' అనే అంశంపై ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు. వందశాతం అక్షరాస్యత సాధించినట్లయితే మహిళలు ఉన్నత స్థానాల్లో స్థిరపడే అవకాశం ఉంటుందన్నారు. రిసోర్స్ పర్సన్ బాలరాజు, ఎన్ఎస్ఎస్ పీవో నయనాదేవి, అధ్యాపకులు కుమారస్వామి, సబీఫాతిమా, చంద్రమౌళి, విజయ, అనిత, రాజ్యలక్ష్మి, పరశురాములు, శ్రీనివాస్, రమేశ్ పాల్గొన్నారు.

అమరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి24: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరుల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. నేటి నుంచి ఈ నెల 28వరకు సంగారెడ్డిలో జరిగే సీపీఎం రాష్ట్ర మహాసభ ప్రాంగణం వరకు సాగే అమరవీరుల జ్యోతి యాత్రను శుక్రవారం ధూళిమిట్ట మండలంలోని బైరాన్‌పల్లి బురుజు వద్ద సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఆలేటి యాదగిరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన అమరజ్యోతిని వెలిగించి బైరాన్‌పల్లి అమరవీరులకు నివాళులర్పించారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శశిధర్, సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు వెంకట్‌మావో, రవీందర్, అరుణ్‌కుమార్, రవికుమార్, శారద, ప్రశాంత్, మద్దూరు మండల కార్యదర్శి ఎండీ షఫీ, చేర్యాల పట్టణ కార్యదర్శి నాగరాజు, ధూళిమిట్ట మండల కార్యదర్శి రాజు, నాయకులు శ్రీహరి, మల్లేశం, శోభ పాల్గొన్నారు.

గజ్వేల్‌లో

గజ్వేల్, జనవరి 24: సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ నెల 25నుంచి 28వరకు నిర్వహించే సీపీఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆపార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎల్లయ్య తెలిపారు. గజ్వేల్‌కు చేరుకున్న బైరాన్‌పల్లి అమరుల జ్యోతి యాత్రకు స్వాగతం పలికిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు రవికుమార్, రంజిత్‌రెడ్డి, సంజీవులు, ప్రవీణ్, భరత్ పాల్గొన్నారు.

పుస్తకాల బహూకరణ

చేర్యాల, జనవరి 24 : మండలంలోని కడవేర్గు ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి పూర్వ విద్యార్థి, విశ్రాంత వైద్యుడు పొలిరెడ్డిలక్ష్మి దంపతులు రూ.5వేల విలువైన పుస్తకాలను బహూకరించారు. డాక్టర్ పొలిరెడ్డి దంపతలను ఉపాధ్యాయులు, హెచ్ఎం పీ.ఎన్.చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో సన్మానించారు. ఉపాధ్యాయులు రమేశ్, కృష్ణమూర్తి, లింగయ్య, కాంతికృష్ణ, మమత, అరుణ, సాజిదా, ప్రీతి, సీఆర్పీ రవీందర్, దినేశ్, శేఖర్ పాల్గొన్నారు.

పెండింగ్ పీఆర్‌సీ అమలు చేయాలి

మిరుదొడ్డి, జనవరి 24 : వెంటనే పీఆర్‌సీని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు జి.తిరుపతి రెడ్డి అన్నారు. శుక్రవారం అందె, అల్వాల, చెప్యాల, మల్లుపల్లి, కాసులాబాద్, మిరుదొడ్డి పాఠశాలలను ఆయన సందర్శించి సమస్యలను తెలుసుకొని టీపీటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం, ఉపాధ్యాయులు రామచంద్రం, విజయ్ కుమార్, బుచ్చిరెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

అంబేద్కర్ ఫొటో పెట్టాలి

గజ్వేల్. జనవరి 24: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఫొటోను గణతంత్ర దినోత్సవం రోజు జెండావిష్కరణ సమయంలో తప్పకుండా పెట్టాలని, అందుకు సంబంధిత డివిజన్ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం ఆర్డీవో చంద్రకళకు వినతిపత్రం అందజేశారు. డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎగొండ స్వామి, డీబీఎఫ్ జిల్లా కార్యదర్శి వేణు, మండలాధ్యక్షుడు చంద్రం పాల్గొన్నారు.

సన్నాహక ర్యాలీకి తరలిరావాలి

హుస్నాబాద్ టౌన్, జనవరి 24: త్వరలో జరిగే లక్ష డప్పులు, వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సిద్దిపేటలో నిర్వహించే సన్నాహక ర్యాలీకి హుస్నాబాద్ ప్రాంతం నుంచి మాదిగలంతా తరలిరావాలని రాష్ట్ర కమిటీ సభ్యుడు, ఎంఈఎఫ్ జిల్లా సహాయ కార్